ప్రజాశక్తి

గురువారం 1 జనవరి 2026 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విశాఖకు భారీగా సిఐటియు శ్రేణులు

ఇంటర్వ్యూ...5లో

మీడియాతో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

సవాళ్లను అధిగమిస్తూ సరికొత్తగా పయనం

- 18.5 శాతం వార్షిక వృద్ధే లక్ష్యం
- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

వార్త 2లో

మీడియాతో మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

సరికొత్త ఆలోచనలతో ప్రగతి పథంలో...

- కలెక్టర్ డి.కె.బాలాజీ

వార్త 2లో

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

మరింత అభివృద్ధి, సంక్షేమం అమలు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో

(మిగతా 2లో)

మరింత అభివృద్ధి, సంక్షేమం అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మంత్రి కొల్లు బుధవారం మీడియాతో మాట్లాడుతూ 2025లో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి మించి 2026లో చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు పంపిణీ చేశామని చెప్పారు. విశాఖలో జరిగిన సదస్సుతో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని తెలిపారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సుమారు 26 పాలసీలు తీసుకొచ్చి పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

రూ.98.95 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ

ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : పేదలకు ఎన్‌టిఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి బుధవారం విజయవాడ లెనిన్ సెంటర్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పెన్షన్ల కింద కొత్త వాటితో కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ.98.95 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎకో స్పేస్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని పటమట శాంతినగర్ ఎకో స్పేస్ అపార్ట్‌మెంట్స్‌లో బుధవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌కట్ చేసి 2026 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి భారంగా వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా చిన్నారులు, మహిళల నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిర్వాహకులు లక్ష్మి నారాయణ, ప్రభాకరరావు, ఆంజనేయులు, కవిత, రమాదేవి, జయరాణి పాల్గొన్నారు.

వికాస్ డిప్లొమా విద్యార్థులకు పతకాలు

విజయవాడ రూరల్ : ఈనెల 29, 30 తేదీల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఐపిఎస్‌జిఎం పోటీలలో వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డిప్లమా విద్యార్థులు పతకాలు సాధించారు. అథ్లెటిక్స్‌కు సంబంధించి 1500 మీటర్ల పరుగు పోటీలో జె శ్రీనివాసులు స్వర్ణం, 800 మీటర్ల పరుగు పోటీలో కాంస్య పతకాలు సాధించాడు. 4X400 మీటర్స్ రిలేలో జి రాంబాబు, ఎస్ కుమార్, బి దివాకర్, కే గంగరాజు రజితం సాధించారని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.గోపాలకృష్ణ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఎన్.సత్యనారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉదయ్, డాక్టర్ డి రత్నబాబు, అధ్యాపకులు కూడా అభినందనలు తెలియజేశారు.

సరికొత్త ఆలోచనలతో ప్రగతి పథంలో...

•కలెక్టర్ డికె.బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం మీ కోసం సమావేశ హాలులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, అందరి సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. కృష్ణాజిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. జిల్లా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రాథమిక రంగమైన వ్యవసాయం, ఉద్యానవనం, ఆక్వా కల్చర్, పాడి పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అన్ని రంగాల్లో జిల్లా డొమెస్టిక్ ఉత్పత్తి (డిడిపి) పెంపొందించేందుకు చాలా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈసారి ఎక్కువగా పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా అధిక ఆదాయం పొందే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. ముఖ్యంగా సెక్స్ సార్టెడ్ సెమెన్‌తో కృత్రిమ గర్భధారణచేసి ఆడ పశువులే జన్మించే విధంగా కృషి చేశామన్నారు. జిల్లాలో దాదాపు 7500 దాకా ఆడ పశువులు జన్మించేలా చేసి పాల ఉత్పత్తి పెంపుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఒకేసారి ఆక్వా కల్చర్ సాగు చాలా పెద్ద స్థాయిలో జరుగుతోందన్నారు. జిల్లాలో 60,925 ఎకరాల్లో ఆక్వా జోన్ జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఎక్కడా అంతరం లేకుండా ఆక్వా జోన్ను మరింత విస్తరిస్తామన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) పథకం కింద 867 యూనిట్లను మంజూరు చేశామని, వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈసారి గతంలో ఎన్నడూ లేనివిధంగా గత సంవత్సరంతో పోలిస్తే ఎంతో మిన్నగా ధాన్యం సేకరించినట్లు చెప్పారు. గత సంవత్సరం 3,66,998 టన్నుల ధాన్యం సేకరించగా, ఈ సంవత్సరం దాదాపు అంతకంటే 1.80 లక్షల టన్నులు అదనంగా అంటే 5,42,609 టన్నులను సేకరించినట్లు చెప్పారు. మొదటిసారి జిల్లాచరిత్రలో ఎన్నడు లేనివిధంగా ధాన్యాన్ని సేకరించి రైల్వేవేగన్ల ద్వారా రవాణా చేశామన్నారు. రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ప్రోత్సహించాలని ఉద్దేశంతోపాటు తుపానును తట్టుకునే విధంగా పిఎండిఎస్పై కింద ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టామన్నారు. గత సంవత్సరం 29 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయగా, ఈసారి 39,888 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా 4 వేల మంది రైతులు అదనంగా లబ్ధి పొందారన్నారు. ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త అనే నినాదంతో జీవనోపాధిని పెద్ద స్థాయిలో కల్పించే దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో 150 మందిని గుర్తించి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడేందుకు ప్రయత్నించినట్లు చెప్పారు. 312 మంది ఔత్సాహిక వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారని, అందులో ఇప్పటికే 179 మందికి ఆర్థిక సహాయం అందించి వారి పురోభివృద్ధికి తోడ్పడ్డామని తెలిపారు. అందులో ఇప్పటికే 154 యూనిట్లు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈసారి బ్యాంకు లింకేజీల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రూ.799 కోట్ల లక్ష్యానికిగాను రూ.864 కోట్ల రుణాలు అందించి జిల్లా... రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే శ్రీనిధి పథకంలో కూడా జిల్లా లక్ష్యం రూ.153 కోట్లు కాగా, రూ.166 కోట్లు చేసి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా జిల్లాలో 455.84 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించామన్నారు. జిల్లాలో 236 పంచాయతీల్లో ఇన్‌లైన్ క్లోరినేషన్ చేపట్టామని, ఆటోమేటిక్ క్లోరినేషన్ పూర్తయ్యే దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో నీటి పన్ను రూ.17.28 కోట్లు వసూలు చేసి రాష్ట్రంలోనే జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు. సూర్యఘర్ పథకం అమలులో 5318 గృహాలకు సౌరఫలకాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయమన్నారు. ఈసారి జనవరి 1న కృష్ణ సంకల్పం పేరుతో జిల్లాలోని 42 బాలికల వసతి గృహాలకు అవసరమైన ఇన్సినిరేటర్ల సరఫరా చేసేందుకు, కింద కూర్చొని చదువుకునేందుకు విద్యార్థులకు అవసరమైన 534 చిన్న సైజు బల్లలను అందజేయనున్నామన్నారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ 'టీం కృష్ణా' అభినందనలు తెలియజేస్తోందన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవ చేయడంలో విశేషంగా కృషి చేస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

సవాళ్లను అధిగమిస్తూ సరికొత్తగా పయనం

•18.5 శాతం వార్షిక వృద్ధే లక్ష్యం

•కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అభివృద్ధి దిశగా కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగులు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఏడాది కాలంలో అందరి సహకారం, సమిష్టి కృషితో ఎన్నో విజయాలు సాధించామన్నారు. గతంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమగ్రాభివృద్ధికి దారితీసే ప్రణాళికలను అమలు చేస్తున్నామని చెప్పారు. అందరి సహకారంతో 2026లోనూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తామన్నారు. విజయవాడ గురునానక్ కాలనీ రోడ్డు శుభగ్న వేదిక ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లోనూ 18.5 శాతం వార్షిక వద్ధే లక్ష్యంగా పటిష్ఠ ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. వివిధ శాఖలకు సంబంధించి 315 కీలక ప్రగతి సూచిక (కేపీఐ)ల్లో 83 స్కోరుతో రాష్ట్రంలోనే జిల్లా నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ ప్రతి సూచికలోనూ ముందంజలో నిలిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2023-24లో తలసరి ఆదాయం రూ.3,21,651 కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ.4,17,412 అని చెప్పారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి దిశగా పయనిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

ప్రతి నియోజకవర్గానికి దార్శనిక ప్రణాళికలు

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి నియోజకవర్గ అభివృద్ధిపై దార్శనిక ప్రణాళికలతో ప్రత్యేక ద ష్టిసారిస్తున్నామ కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎ.కొండూరుకు అదనపు డయాలసిస్ కేంద్రం రావడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్లడంతోపాటు స్థానికంగా ఉపాధి కల్పనకు, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల్లో పనులు ప్రారంభమయ్యాయన్నారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. రెండు ప్రపంచ రికార్డులు కూడా సొంతం చేసుకున్నామన్నారు. రికార్డు స్థాయిలో భక్తులతోపాటు కృష్ణమ్మకు భారీగా వరద ప్రవాహం వచ్చినా ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.

లోటుపాట్లను సరిదిద్దుకుంటూ...

నిర్మాణాత్మక సద్విమర్శలను స్వీకరించి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒక్క పారిశ్రామిక రంగంలోనే కాకుండా అన్నింటా ఈజ్ ఆఫ్ డూయింగ్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యమిస్తూ సత్వర ప్రగతికి టీమ్ ఎన్‌టిఆర్ కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పోల్చితే జిల్లాలో సేవారంగం అధిక శాతం వాటా (దాదాపు 67 శాతం) కలిగి ఉందన్నారు. ఈ రంగంలో మరింత అభివృద్ధికి ఆస్కారముందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా ట్యాక్సీ యాప్‌తోపాటు ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మొంథా తుపాను సమయంలో డేటా అనలిటిక్స్ సహాయంతో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలిచ్చాయన్నారు. పరిపాలనలోనూ రియల్‌టైమ్ గవర్నెన్స్, డేటా ట్యాంకు సహకారంతో ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ అంటే కేవలం ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కేంద్రం మాత్రమే కాదని, అమరావతి ప్రాంతానికి గేట్ వే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, SHAIK MEERA THUNNISHA BEGUM (old Name) Daughter of SHAIK PAKEER-SAHEB shall henceforth beknown as **NURBASHA MEERUNNISA BEGUM** (New Name) Daughter of **NURBASHA PAKIR SAHEB.**
Station: NANDIGAMA
Dated: 01/01/2026

LOST OF PROPERTY DOCUMENTT

I, **REMINISETTI NAGA KUMARI**, W/o. VENKAIAH, aged 43 years, residing at D.No. 9-15, Near Ramalayam, Yerrabalem, Mangalagiri, Guntur District. Andhra Pradesh-522 503. I, solemnly oath and affirmation state as under: (Aadhar No: 3483 1759 7330).

I hereby declare that I have registered property in the R.S.No. 49, situated at Rayanapadu Panchayath and the schedule property was purchased by me on 05-06-1984 through Muttavarapu Murali Krishna, S/o. Muttavarapu Venkateswara Rao, and it was registered in the Vijayawada Sub-Registrar Office as Document No. 3600/1984 and it is true that the record has been lost by me in the Bharathi Nagar area, Nearest Xerox by bike on 31-12-2025. I searched a lot, but I am unable to trace it and it is lost beyond recovery.

If any one found the above said document please hand over in the above said address or please call me in the below given cell no.

✆ 85007 20716

గ్రామ పంచాయితీ కార్యాలయము, కంచికచర్ల

బహిరంగ వేలము

ఆర్.ఓ.సి. నెం. 5/2025 **తేది. 29.12.2025.**

యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన డి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ షాపులకు ది.02.01.2026వ తేదీ మధ్యాహ్నం గం.03.00లకు పంచాయితీ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. బహిరంగ వేలం పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించుటకు లేక రద్దు చేయుటకు వివిధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారము పంచాయితీ కార్యదర్శివారికి కలదు. వివరములకు కార్యాలయ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	ఐటమ్ వివరము	కాలము
1.	డి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం.1 నుండి 11 వరకు మరియు 13 నుండి 27 వరకు.	ది. 1.1.2026 నుండి ది. 31.12.2028 వరకు (మూడు సంవత్సరముల కాలము)

(సం) వి. సుబ్రహ్మణ్యం
పంచాయతీ కార్యదర్శి,
కంచికచర్ల గ్రామపంచాయతీ

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నవ ఆశయం సత్య గ్రూప్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందచేశారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు జగనన్న కాలనీకి చెందిన అనగాని గౌతమి (21) అనే యువతి మంగళవారం ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న నవ ఆశయం సత్య గ్రూప్ వ్యవస్థాపకులు దాసి సత్యనారాయణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చిలంకుర్తి రవి కి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా తమ సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం నీలకంటేశ్వరపురానికి చెందిన భట్టే ఆంథోనీ బుధవారం అనారోగ్యంతో మ తి చెందగా ఆ కుటుంబాన్ని కూడా దాసి సత్యనారాయణ పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ ఆశయం గ్రూప్ సభ్యులు చెబత్తిన. నందిశ్వరరావు, పాస్టర్ ఎలీషా పాల్గొన్నారు.

ఎల్ఎల్‌బి, బిఎఎల్ఎల్‌బి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణావిశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి ఎల్ఎల్ బి, బీఏఎల్ ఎల్‌బి 2, 6 సెమిస్టర్ పునఃమూల్యాంకనా ఫలితాలను బుధవారం విశ్వవిద్యాల యి ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి. వీరబ్రహ్మాచారి తెలిపారు. ఎల్ఎల్‌బి, బిఏ ఎల్ఎల్ బి 6 సెమిస్టర్ 99 మంది రాయగా 64.64 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని బ్రహ్మాచారి తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు : యార్లగడ్డ

స్థానికులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములపై ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. బుధవారం బుద్ధవరం, కేసరపల్లి గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దావాజీగూడెం నుండి గన్నవరం వరకు రహదారి విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. ఆ ప్రాంతంలో కాలినడకన తిరిగి రహదారి ఆక్రమణలు స్వయంగా చూసిన ఎమ్మెల్యే, ఆక్రమణలు వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గన్నవరంలో 17 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుండి స్వాధీనం చేసుకున్న తహసీల్దార్ శివయ్యను ఎమ్మెల్యే అభినందించారు. గాంధీ బొమ్మ కూడలి నుండి పోలీస్ స్టేషను వరకు రహదారి విస్తరణ పనుల పురోగతిని పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం సర్పంచ్ పాలడుగు నాని, మాజీ సర్పంచ్ గూడపాటి తులసీ మోహన్, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, గొంది నరేంద్ర పాల్గొన్నారు.

రోడ్డుపై డ్రైనేజీ నీటితో ఇబ్బందులు

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీలోని కానూరు తులసి నగర్, సనత్ నగర్‌లో రెండు రోజులుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు పట్టించుకునే దాఖలు లేవని స్థానికులు వాపోతున్నారు. తులసి నగర్ ఐదో నెంబర్ రోడ్లు మీదకు డ్రైనేజీ నీళ్లు వచ్చి కింద భాగంలో ఉన్న ఇళ్లలోనికి డ్రైనేజీ వాటర్ వచ్చి చాలా ఇబ్బందికరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులో రాకపోకలు సాగించే వారు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను అధికారులు, ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని అంటున్నారు.

నాటు సారా బట్టీలపై దాడులు : ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : గ్రామీణ ప్రాంతాల్లో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు వచ్చిన సమాచారంపై బుధవారం ఉదయం మచిలీపట్నం ఈఎస్టీపీ సిఐ లక్ష్మణరావు నేతృత్వంలో సిబ్బంది దాడులు చేశారు. గోకవరం విఆర్ఓ శివ నాగ ప్రసాద్‌తో కలిసి గోకవరం పంచాయతీ రెడ్డిపాలెం గ్రామంలో దాడులు నిర్వహించి అక్కడ గ్రామ శివారు చెట్ల పొదల్లో నాటు సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులు బక్కావెంకటరెడ్డి, పుల్లా బాలకృష్ణలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 15 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. చుట్టుపక్కల పొదలలో నిల్వచేసిన 300 లీటర్ల బెల్లం ఊటను గ్రామ రెవెన్యూ అధికారి సమక్షంలో ధ్వంసం చేశారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించామని సిఐ తెలిపారు. ఈ దాడులలో సీఐ లక్ష్మణరావుతో పాటు హెడ్ కానిస్టేబుల్ జి శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ వినయ్ , అనిల్ లు పాల్గొన్నారు.

హరికృష్ణకు సత్కారం

ప్రజాశక్తి-కంకిపాడు : మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వీరంకి గురుమూర్తి బుధవారం కంకిపాడులో టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన తుమ్మలపల్లి హరికృష్ణను ఆయన కార్యాలయంలో కలసి సత్కరించారు. అలాగే నూతన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు వీరంకి గురుమూర్తిని కూడా హరికృష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, ప్రొద్దుటూరు ఈడా కోటేశ్వరరావు, ప్రొద్దుటూరు గ్రామ ఉపాధ్యక్షుడు ఈడా రాంబాబు, పెనమలూరు నియోజకవర్గ ఐటిడిపి నాయకులు తిరువీదుల సతీష్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : పామర్రులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బుధవారం 11,18,861 రూపాయల నగదు సిఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పామర్రు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి చాట్ల పెద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : లక్ష్మీపురం శివారు రామానగరం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన వెలగం అనురాధకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు 8వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం బాధితురాలకు అందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరం వెంకట సత్యనారాయణ (నాని), లక్ష్మీపురం పంచాయతీ నెంబర్ తోట ప్రసాద్, యాసం. నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

గన్నవరం వాకర్స్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈ క్యాలెండర్ ను కనగాల వెంకటేశ్వరరావు, తిరువీధి వెంకయ్య (న్యాయవాది) ప్రచురించారు. సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీలను నిర్వహించాలని, నూతన సంవత్సరంలో సభ్యత్వ నమోదు, సంఘం ఆవరణంలోని పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధుల సమకూర్చుకోవాలనే విషయాలపై చర్చించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కెవిఆర్ కిషోర్, శ్రీనివాసరావు, ముక్కామల సుబ్బారావు, సి. హెచ్. రామారావు, యనమదల సుబ్బారావు, సి. హెచ్. శ్రీనివాసరావు, బొక్కినాల కోటేశ్వరరావు, గంప. సాంబశివరావు, బి. బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల కేలండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం స్థానిక నియోజక వర్గ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2026 వ సంవత్సరం ఉద్యోగులందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. సమాజ గమనం లోనూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ ఉద్యోగులు వెన్నెముక వంటి వారని ప్రశంసించారు. కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. రాము, తోట వరప్రసాద్, కోశాధికారి బి. సురేష్ , వైస్ ప్రెసిడెంట్లు పవన్, సలీం, శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్ ను ఎంఎల్ఎ బోడే ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకర్, తుమ్మలపల్లి హరికృష్ణ, కోయ ఆనంద్ పాల్గొన్నారు.

రైతు, కౌలు రైతు సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ రైతు ,కౌలు రైతు కృష్ణాజిల్లా సంఘం ముద్రించిన 2026 క్యాలండర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఏపీ రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు. కె శివ నాగేంద్రం ,గౌరిశెట్టి నాగేశ్వరరావు. ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు. టీవీ లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు, జిల్లా నాయ కులు సిహెచ్ శ్రీహరి, వాకారామచంద్రరావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ, జీవో పుస్తకం, క్యాలెండర్ స్టిక్కరింగ్ లను, సీఎల్ ప్యాడ్లను మండల విద్యాశాఖ అధికారిణి కుమారి రజనీ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు నీలం ప్రభాకర్, పట్టణ శాఖ అధ్యక్షులు మీరా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కే సతీష్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి హుస్సేన్ పాషా, జిల్లా కార్యదర్శులు కేసీఆర్ పవన్ , ఆడిట్ కమిటీ సభ్యులు వి. మురళీకృష్ణ, పట్టణ శాఖ మహిళా కార్యదర్శి కె లోలాక్షి, కార్యదర్శులు రాజేష్, ఉప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కొండలమ్మ క్యాలెండర్ల ఆవిష్కరణ...

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన నూతన సంవత్సర క్యాలెండర్లను అమ్మవారి సన్నిధిలో బుధవారం దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు (మోహన్) చేతుల మీదుగా ఈఓ ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో కొండలమ్మ దేవస్థానం కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

రైతు,కౌలు రైతు సంఘం కేలండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

గుడివాడలో యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఒక్కరోజు ముందుగానే పింఛన్లు

● ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నగరంలోని మిథిలా నగర్, విద్యాధరపురం, పరిసర ప్రాంతాలలో వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పింఛను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 18,476 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 23,396, సర్కిల్ 3 పరిధిలో 18,268 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తదుపరి ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు వద్ద గల అన్న కాంటీన్ పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్తాఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, పాల్గొన్నారు.

టిడిపికి కార్యకర్తలే ఊపిరి : ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి-మైలవరం

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ మైలవరం పట్టణంలోని 21 మంది ఉత్తమ కార్యకర్తలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ సారధ్యంలో తన పరిధిలోని ఆరు బూతులలో ఉత్తమ కార్యకర్తలు ప్రశంస పత్రాలు సాధించారని, రాష్ట్రంలోని ఈ అరుదైన ఘనత సాధించిన యూనిట్ ఇన్చార్జిగా లితీష్ రికార్డు నెలకొల్పారన్నారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని లంక లితీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీశ్రీ స్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-జి. కొండూరు: మండల ప్రధాన కేంద్రంలో ఉన్న శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జి కొండూరు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, మండల అభివృద్ధి అధికారి బి.రామకృష్ణ నాయక్, జి కొండూరు ఎస్సై సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ తిరుపతమ్మ, రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో కొత్త గోల్స్ ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరసింహారావు, జి కొండూరు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్, కరెస్పాండెంట్ రమ్య, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గొర్రి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది దళిత పేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. బావాజీపేటలో గొర్రి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్, బాడవ పేట యూత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన చీరలు పంపిణీ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు గొర్రి శ్రీనివాస చక్రవర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత డాక్టర్ విశ్వనాథ్ బాడవ పేట యూత్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు మోహన్, ఉదయ్,రాజశేఖర్, భాస్కరరావు, మట్టా కాసులు, బెన్ హర్ తదితరులు పాల్గొన్నారు



'సూపర్ సిక్స్' అమలుకు ప్రాధాన్యత : టిడిపి

ప్రజాశక్తి-వత్సవాయి : సూపర్ సిక్స్ పథకాల అమలుకు సిఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని టిడిపి మండల ఉపాధ్యక్షులు దారెల్లి చిరంజీవి అన్నారు. బుధవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ పేరుతో ప్రతి రైతుకు రైతు భరోసా కింద రూ.20 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు రూ.15 వేలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి కూడా రాబోయే రోజుల్లో ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులకు అందగా ఉండేందుకు డిసెంబర్ 31నే పింఛన్లు అందజేసినట్లు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-వత్సవాయి : రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సిఎం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పాల సేకరణ భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామీణ పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడం, పాల ఉత్పత్తిదారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. మొత్తం రూ.4,25,000 వ్యయంతో ఈ పాల సేకరణ భవనం నిర్మించినట్లు తెలిపారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ సమన్వయంతో రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమ వెన్నెముక వంటిదని, రైతులు, పాల ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర లభించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. తొలుత గ్రామంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని చిన్ని, రాష్ట్ర మిల్క్ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

ఐదేళ్లలో ఎయిమ్స్‌కు మంచినీళ్లు కూడా ఇవ్వలేదు: దేవినేని

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ.2,743 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని మాజీ మంత్రి దేవినేని ఉమా తెలిపారు. బుధవారం గొల్లపూడిలో జరిగిన పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. జగన్ ఐదేళ్ల కాలంలో ఎయిమ్స్‌కు కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని, ఇప్పుడు మాత్రం పిపిపిని వ్యతిరేకిస్తూ సంతకాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు.

పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కెవిఆర్ కళాశాలలో బుధవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్, విజ్ఞాన్ నగర్ క్యాంపస్‌లలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి కేక్ కట్ చేయించారు. రాబోయే సంవత్సరంలో విద్యార్థులందరూ చక్కగా చదివి అద్వితీయమైన విజయాలను అందుకోవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.

భీమా రంగంలో గణనీయమైన మార్పులు

● భీమా అవగాహనా కమిటీ చైర్మన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భీమా రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ముఖ్యంగా జీవిత బీమాలో పెను మార్పులకు నాంది పలికిందని బీమా అవగాహనా కమిటీ (బఎసి లైఫ్) చైర్ పర్సన్ కమలేష్ రావు అన్నారు. 2025 సంవత్సరం ముగింపు సందర్భంగా జీవిత బీమా నివేదిక వివరాలపై బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025 సంవత్సరం కొన్ని గీటురాయి కస్టమర్ కేంద్రిత చొరవ కార్యక్రమాలను చవి చూసిందన్నారు. సరెండర్ విలువ నియమ నిబంధనలలో మార్పుతో ఈ సంవత్సరం మొదలైందని, జిఎస్‌టి మినహాయింపు,బీమా సుగమ్ పోర్టల్ ఆవిష్కరణతో అది తన అభివృద్ధి మార్గాన్ని కొనసాగించిందని తెలిపారు. బీమా సంస్థలు మెరుగైన ఇంకా మరింత ఘనమైన ఉత్పాదనలను అందించే ఆవిష్కరణలను 2026 సంవత్సరం చవి చూడవచ్చని అన్నారు.

బాధిత కుటుంబాలకు బొమ్మసాని సాయం

ప్రజాశక్తి విజయవాడ సిటీ : విజయవాడ రూరల్ జక్కంపూడి గ్రామంలోని వైయస్సార్ కాలనీలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు బుధవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో కాలనీలో నివసిస్తున్న టిడిపి కార్యకర్తలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తల కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసే భరోసా ఇచ్చారు. జక్కంపూడి కాలనీ 127 బ్లాక్‌లో నివసించే కర్ర చిట్టిబాబు, 146 బ్లాక్కు చెందిన వేముల దుర్గారావు, 207 బ్లాక్‌లో ఉంటున్న పేతురు వారి కుటుంబ సభ్యులను వేర్వేరుగా కలిసి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య స్వగృహంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి ముక్తేశ్వరరావు, అల్లిక నరసింహారావు, మండల కార్యదర్శులు ఎం డి మునీర్ బాషా, ఎస్ గంగాధరరావు, ఎం దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: దుర్గగుడి పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసిన కారులో చోరీకి పాల్పడ్డ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన చింత గణేష్ పార్కింగ్ ఏరియాలోని కారులో బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు తెలియజేశారు. విదేశాలలో కార్ డ్రైవర్‌గా పని చేసిన చింత గణేష్ 2019 నుంచి ఇండియాలోనే జీవిస్తున్నాడని, చెడు వ్యసనాలకు బానిసై పార్కింగ్ స్టాండ్ వద్ద ఉన్న కారులలో బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్నట్లు పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ. 25 లక్షలు విలువ గల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏ డి సి పి రాజారావు, ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ రామ్ కుమార్ తెలిపారు.

ఇరువురి నేత్రాలు దానం

ప్రజాశక్తి-గంపలగూడెం: చనిపోయి కూడా నేత్రాలు దానం చేసిన సంఘటన గంపలగూడెంలో బుధవారం చోటుచేసుకుంది. కొత్తపల్లి గ్రామా నికి చెందిన గువ్వల నాగేశ్వర రెడ్డి (84), గంపలగూడెం టౌనుకు చెందిన నేరెళ్ల వెంకటేశ్వరరావు (83) వయోభారంతో మృతి చెందారు. తిరువూరు లైన్స్ క్లబ్ ప్రతినిధి భోగిరెడ్డి కృష్ణారెడ్డి సూచన మేరకు నేత్రాలను దానం చేసేందుకు ఇరువురి కుటుంబాలు అంగీకరించారు. విజయవాడ ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది నేత్రాలను సేకరించారు.

ఎల్ఒసిలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గంలో ఇద్దరికి ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో అందజేశారు. భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం 46వ డివిజన్‌కు చెందిన బత్తుల జీవన్ తేజ్ ఐటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.20 లక్షలు, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 51వ డివిజన్ కు చెందిన గూడెల తవుడుకు వైద్య ఖర్చుల కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ పత్రాలను అందచేశారు. 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్, బంకా నాగమణి, విజయవాడ తెలుగుదేశం పార్లమెంటు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోగంటి రామారావు, 46 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు లోకేష్, యం యల్ ఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, పాల్గొన్నారు..

స్థిరమైన వృద్ధి సాధించిన ఎన్ఎస్ఇ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించిన తన వార్షిక ముఖ్యాంశాలను విడుదల చేసిందని, ఎన్ఎస్ఇ స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తుందని సంస్థ ప్రతినిధి ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్ఇలో లిస్టైన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.439 లక్షల కోట్ల నుంచి రూ.469 లక్షల కోట్లకు పెరిగి, 6.8 శాతం వృద్ధిని సాధించిందన్నారు. ఎన్ఎస్ఇ 16.2 శాతం గ్లోబల్ వాటాతో కొత్త లిస్టింగ్లలో ప్రపంచ వ్యాప్తంగా 2వ స్థానంలో నిలిచిందని తెలిపారు.

విశాఖకు భారీగా సిఐటియు శ్రేణులు

- మహాసభ, బహిరంగ సభ విజయవంతంపై విస్తృత ప్రచారం
- భవిష్యత్ కర్తవ్యాలపై ప్రణాళిక
- ప్రజాశక్తితో ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ : విశాఖపట్నంలో ప్రారంభమైన సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో భాగంగా జనవరి 4న జరిగే భారీ బహిరంగ సభకు ఎన్‌టిఆర్ జిల్లా నుండి పెద్దఎత్తున శ్రేణులు తరలివెళ్లనున్నాయని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఆయా రంగాల్లో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు భారీగా తరలి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ఇప్పటికే కొంతమంది కార్యకర్తలు ఆయా మార్గాల ద్వారా తరలివెళ్లినట్లు చెప్పారు. మహాసభ విజయవంతానికి జరిగిన కృషి, భవిష్యత్ కర్తవ్యాలు, ఉద్యమాల అనుభవాలపై ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : సిఐటియు అఖిల భారత మహాసభ విజయవంతానికి జిల్లాలో జరిగిన కృషి ఏమిటి?

మహాసభ, బహిరంగ సభలను విజయవంతం చేసేందుకు జిల్లా నాయకత్వం ఆరు నెలలు ముందుగానే కసరత్తు ప్రారంభించింది. జూన్ 7న విజయవాడలో వర్క్‌షాపు నిర్వహించాము. దానికి మహాసభ విజయవంతానికి సంబంధించి బృహత్తర ప్రణాళికను తయారు చేశాము. ఆ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాం. పలు రూపాల్లో కార్మికవర్గంలోకి వెళ్లాం. వేలాది మంది సంఘటిత, అసంఘటిత కార్మికులతోపాటు కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో మహాసభ ప్రాధ్యాతను వివరిస్తూ ప్రచారం చేశాం. 50 వేలకుపైగా కరపత్రాలు పంచాం. వందలాది బ్యానర్లు ఏర్పాటు చేశాం. పెద్ద సంఖ్యలో వాల్‌పోస్టర్లు ముద్రించి అంటించాం. పదుల సంఖ్యలో హోర్డింగ్‌లు పెట్టాం. వాల్ రైటింగ్స్ రాయించాం. బైక్‌ర్యాలీలు, విస్తృత సమావేశాలు, గ్రూపు సమావేశాలు, గేట్ మీటింగ్‌లు, ప్రచార జాతాలు తదితర రూపాల్లో కార్మికుల పని ప్రదేశాల్లో, వారి నివాస ప్రాంతాల్లో దళాలుగా ఏర్పడి ప్రచారం చేశాం. ఇటీవల జరిగిన సిఐటియు జిల్లా మహాసభ, నగర, పట్టణ, మండల స్థాయిల్లో జరిగిన సిఐటియు, దాని అనుబంధ యూనియన్ల మహాసభల్లోనూ చర్చించాం. విజయవాడ ఈస్ట్, వెస్ట్, సెంట్రల్ సిటీలు, జిల్లాలోని తిరువూరు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, మైలవరం తదితర పట్టణాలు, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, జాతాల రూపంలో ప్రచారం జరిగింది. సమస్యలపై ఆందోళనల సమయంలోనూ మహాసభ ప్రత్యేకత, దాని విజయవంతం చేయడంపై ప్రచారం చేశాం. స్కీమ్ వర్కర్లు, అంగన్‌వాడీల ప్రాజెక్టుల వారీగా, పిహెచ్‌సి-యుపిహెచ్‌సి గ్రామాలు, వార్డుల వారీగా ప్రచారాన్ని తీసుకెళ్లాం.

ప్రశ్న : భవిష్యత్ పోరాటాలను వివరించగలరా?

కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభ ఇచ్చే పిలుపులను విజయవంతం చేసేందుకు ప్రయత్నిస్తాం. ఆందోళనా-పోరాటాల పిలుపులతోపాటు స్థానికంగా కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను రూపొందించుకొని ఉద్యమిస్తాం. ప్రధానంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను ఎన్‌టిఆర్ జిల్లాలో సంపూర్ణంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తాం. అలాగే ప్రభుత్వంలోని కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం. అలాగే మూడు మాసాల నుంచి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలు మంజూరు చేయాలని, విజయవాడ నగరంతోపాటు మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాల మంజూరు చేయాలని ఆందోళనా, పోరాటాలు నిర్వహిస్తాం. ఇదే రీతిలో సంఘటిత, అసంఘటిత రంగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాడతాం. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలకు రూపకల్పన చేస్తాం.

ప్రజాసంఘాల బైక్ ర్యాలీ

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఈనెల 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వెన్నూ తల గ్రామ సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహన్‌రావు సిఐటియు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామరాజు, వెంకటేశ్వరరావు, రాజారావు, సుబ్బారెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

'దివిసీమ గాంధీ' పుస్తకావిష్కరణ

పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : హైదరా బాద్‌లో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ఘంటసాల మండలం శ్రీకాకుళం ఎంపీటీసీ టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు బుధవారం ఉదయం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం చిన్నా తనయుడు తేజేంద్ర కుమార్ రచించిన 'దివిసీమ గాంధీ - మండలి వెంకట కృష్ణారావు' అనే పుస్తకాన్ని బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారి వెంట మాదాసు వినయ్, డాంగే కుమార్ ఉన్నారు.

గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఆటల పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లను సాధించి గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ బుధవారం విలేకరులకు తెలిపారు. ప్రాంతీయ బాల బాలికల ఆటల పోటీలు, రీజినల్ మీట్‌ను విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో ఈ నెల 29, 30వ తేదీలలో ఉమ్మడి కృష్ణా, ఎన్.టి.ఆర్. జిల్లాలకు నిర్వహించారని చెప్పారు. ఈ మీట్‌లో తమ పాలిటెక్నిక్ బాల బాలికలకే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లు రావడం విశేషమని పేర్కొన్నారు. అంతే కాకుండా బాల బాలికల స్పోర్ట్స్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను కూడా తమ గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులైన డి.వర్ష, వెంకట దుర్గ, బి.శరణ తేజ్‌లకు రావడం హర్షించతగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.

రేపు పాస్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండలంలోని రీ-సర్వే పూర్తయిన మూడు రెవెన్యూ గ్రామాల రైతులకు జనవరి 2, 3 తేదీల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బి.విజయప్రసాద్ తెలిపారు. జనవరి 2వ తేదీ ఉదయం 11 గంటలకు దేవరకోట సచివాలయం వద్ద జరిగే గ్రామ సభలో బిరుదుగడ్డ, ఎలికలకుదురు గ్రామాల రైతులకు, అలాగే జనవరి 3వ తేదీ ఉదయం 11 గంటలకు బోళ్లపాడు సచివాలయం వద్ద జరిగే గ్రామసభలో పాస్ పుస్తకాలు అందజేయనున్నారు.

సమన్వయంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యం : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జిల్లాలో పోలీసు అధికారుల, సిబ్బంది సమన్వయంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యమని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ప్రకటనలో తెలిపారు. ముందస్తు నిఘ త్వరిత స్పందన విజిబుల్ పాలిసింగ్ అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సమాచార వ్యవస్థ బలోపేతం కారణంగానే జిల్లాలో 32 శాతం నేరాల తగ్గినట్లు వెల్లడించారు. మహిళలు చిన్నారులు భద్రత కోసం చేపట్టిన కార్యచరణ లో భాగంగా గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మహిళలపై జరుగుతున్న నేరాలు 29 శాతం తగ్గుదల అయినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టడంలో కృష్ణాజిల్లా ప్రధమ స్థానంలో ఉందన్నారు. రాబోయే కాలంలో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

వైభవంగా నగరోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కాకర్ల వీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో స్వామివారి నగరోత్సవం దేవాదాయ శాఖ, దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, ఈవో కె వేణుగోపాలరావులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి నగరోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సత్యసంధత పాత్రికేయులకు స్ఫూర్తి కావాలి

- సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్

మాట్లాడుతున్న ఆలపాటి సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండలి వెంకటకృష్ణారావు, మహాత్మా గాంధీ అనుసరించిన సత్యసంధత నేటి జర్నలిస్టులకు స్ఫూర్తి కావాలని సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో సీనియర్ పాత్రికేయులకు మండలి కృష్ణ రాయ పురస్కారాలు ప్రదానం చేశారు. నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విలేకరులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అనుసరించిన సత్యసంధత, అహింస, నిరాడంబరతను కృష్ణారావు జీవితాంతం అనుసరించారని, రాజకీయ నాయకుల్లో కృష్ణారావు మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఆకాశవాణి మాజీ డైరెక్టర్ ముంజులూరి కృష్ణకుమారి, ఎన్నారై కిరణ్ ప్రభ దంపతులు, ఈనాడు సబ్ ఎడిటర్ టిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనం పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేశామని, త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని గ్రామ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు తెలిపారు. గ్రామంలో దాతల విరాళాలు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న జడ్పీ హైస్కూల్ పరిశీలించారు. జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు కేటాయించిన జిల్లా పరిషత్ నిధులు రూ.20 లక్షలతో పోతురాజు గుడి నుంచి చెరువు వరకూ నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ పరిశీలించారు. ఇటీవల కొండముచ్చు దాడిలో గాయపడిన పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కేసాని శ్రీనివాసరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, బొబ్బర్లంక గ్రామ టీడీపీ నాయకులు కోనేరు శివలీల, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కేసాని శివుడు, ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మార్కెట్లు కళకళ.. షాపులు కిటకిట

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం సాయంత్రం నుండే కంచికచర్లలో జుజ్జూరు రోడ్డు, ప్రధాన రహదారి, చెవిటికల్లు రోడ్డు సెంటర్ నుండి ఆల్ఫా సెంటర్ వరకు వినియోగదారులతో కిటకిటలాడాయి. వస్త్ర దుకాణాలు, రెడీమేడ్ షాపులు, ఫ్యాన్సీ, రోల్డ్ గోల్డ్ షాపులు, చెప్పుల షాపులు, పూలు, పండ్ల దుకాణాల్లో కిటకిటలాడాయి. వీటకితోడు స్వీట్ షాపులు, బిర్యాని సెంటర్‌లలో కొనుగోళ్ళు భారీగా సాగాయి. మహిళలు రంగవల్లులు కొనుగోలు చేశారు. 2025కు వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ మహిళలు ఇళ్ళ ముందు రంగు రంగులతో ముగ్గులు వేసి అలంకరించారు. బేకరీలలో కేకులు వ్యాపారం బాగా జరిగిందని వ్యాపారులు పేర్కొన్నారు. యువకులు రాత్రి 11 గంటల వరకు ఊరి బయట ఖాళీ ప్రదేశాలలో పార్టీలు నిర్వహించారు. మద్యం దుకాణాలుకు ప్రభుత్వం రాత్రి 12 గంటల వరకు అనుమతి ఇవ్వటంతో మద్యం అమ్మకాలు భారీగా జరిగాయి. కంచికచర్లలో ఒక్కో మద్యం షాపులో ప్రతిరోజు సగటున రూ.2 లక్షల మేర మద్యం అమ్మకాలు జరిగేవి. డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరిచి ఉండటం వల్ల ఒక్కో షాపులో బుధవారం ఒక్కరోజు సగటున 3.5 లక్షల రూపాయలు మద్యం అమ్మకాలు జరిగినట్లు సమాచరం. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో కూడా బుధువారం అర్ధరాత్రి వరకు బహిరంగంగానే మద్యం విక్రయాలు జరిగాయని ప్రజలు అంటున్నారు.

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నందిగామ నియోజకవర్గంలోని నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో సిసి రోడ్లు, మెటల్ రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

మాజీ సర్పంచ్ శాంతయ్య మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం వేములనర్వ గ్రామ మాజీ సర్పంచ్ చాట్ల శాంతయ్య (65) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య ఉన్నారు. శాంతయ్య మృతి విషయం తెలిసిన వెంటనే జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొదిలి లక్ష్మీనారాయణ, మండల రైతు విభాగ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇనుపనూరి రామారావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మైలవరం : ప్రజాశక్తి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర కేలండర్‌ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం మైలవరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా పత్రికలు ఉన్నాయని, ఫోర్త్ ఎస్టేట్‌గా పత్రికా రంగాన్ని పిలవబడుతుందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో ప్రజాశక్తి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం, జి కొండూరు ప్రజాశక్తి విలేకరులతో పాటు స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

ప్రజాశక్తి-చందర్లపాడు: ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని చందర్లపాడు ఎస్సై ఆర్ ధర్మరాజు తెలిపారు. మండల కేంద్రమైన చందర్లపాడులోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా పోలీసులకు సహకరించాలని కోరారు. చందర్లపాడు మండలం అంతటా తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలనుకునే వారు పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : కొత్త ఏడాది వేల ముందస్తు పింఛన్లు పంపిణీ పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని సంక్షేమ పాలనకు నిదర్శనమని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరం మండలంలోని కీర్తి రాయినిగూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో జవాబుదారీతనం ఉండాలి : ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి-మైలవరం : ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణకృసాద్ ఆదేశించారు. ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలన్నారు. మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజదర్బారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరిస్తూ, సమస్యల స్వభావాన్ని నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే వసంతస్పష్టమైన సూచనలు జారీ చేశారు. అనంతరం వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలోఅధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'నో హెల్మెట్ - నో ఎంట్రీ'పై ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారికి తిరువూరు పట్టణంలోకి ప్రవేశం లేదని ఎస్ఐ శాతకర్ణి తెలిపారు. హెల్మెట్ ధరించిండి, సురక్షితంగా ఇంటికి చేరండి, నో హెల్మెట్, నో ఎంట్రీ అంటూ పోలీసులు విద్యార్థులతో కలిసి బుధవారం తిరువూరులో ప్రదర్శన నిర్వహించారు. కుటుంబం సురక్షితంగా ఉండాలంటే వాహనం నడిపే వాళ్ళు హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. లేని పక్షంలో తిరువూరు పట్టణంలోకి ప్రవేశం లేదన్నారు.

రూ.10 లక్షలతో సామూహిక పశువుల షెడ్డు నిర్మాణం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సామూహిక పశువుల షెడ్డు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నిర్మాణంలో ఉన్న సామూహిక పశువుల షెడ్డును టిడిపి జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, విజయ డైరీ డైరెక్టర్లు లతో కలిసి బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏడాదిన్నర పాలన అభివృద్ధి సంక్షేమం దిశగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు, విజయ మిల్క్ డైరీ ఎం.డి కొల్లి ఈశ్వర్ బాబు, జనరల్ మేనేజర్ డాక్టర్ పార్రి, కంచికచర్ల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా వారి దర్గా 429వ ఉరుసు మహోత్సవాలలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబులతో కలిసి పాల్గొన్నారు. కుల, మతాలకు అతీతంగా నిర్వహించే షాబుఖారి బాబా దర్గా ఉరుసు ఎంతో మహెూన్నతమైందని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఉరుసు మహెూత్సవానికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపాలిటీ సహకారంతో భక్తుల ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంపై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్ లతోపాటు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మునిసిపాలిటీ 4వ వార్డులో రూ.15 లక్షల సిఆర్డిఏ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కొన్ని పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ బాడిస అంజనా దేవి,కరిమికొండ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

రూ.34.36 కోట్ల రుణాలు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : 2025-26 సంవత్సరంలో డ్వాక్రా సంఘాలకు రూ.34.36 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని నందిగామ వెలుగు డిఆర్‌డిఎ ఎపిఎం కె రవీంద్ర బాబు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బ్యాంకు లింకేజి రుణాలు ద్వారా రూ.27 కోట్ల 36 లక్షలు, స్త్రీ నిధి ద్వారా రూ.6 కోట్లు, సామాజిక భద్రత కింద రూ.70 లక్షలు, ఇంకా పలు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నందిగామ మండలంలో రికార్డు స్థాయిలో రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం : సిఐ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: శాంతిభద్రతల దృష్ట్యా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఇబ్రహీంపట్నం సిఐ చంద్ర శేఖర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకల సమయంలో బాధ్యతాయుతమైన పౌరులుగా పోలీసులకు సహకరించాలని కోరారు.

పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విలియంపేటలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్‌లను మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ బుధవారం పంపిణీ చేశారు. 18వ వార్డు మార్కండేయ స్వామి వారి ఆలయం వద్ద జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 11వ వార్డులో మసీద్ సెంటర్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా సహకారం కేంద్ర బ్యాంక్ అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెంరఘురామ్ అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

కాచవరం మాజీ సర్పంచ్ కన్నుమూత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం కాచవరం గ్రామం మాజీ సర్పంచ్ మొండితోక వెంకటరత్నం (54) తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం కాచవరం గ్రామానికి విచ్చేసి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తంజావూరు అడిషనల్ ఎస్‌పిగా సుజిత్ సంపత్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ చెందిన ఐపిఎస్ అధికారి సుజిత్ సంపత్ తమిళనాడు రాష్ట్రం తంజావూరు జిల్లా అడిషనల్ ఎస్‌పిగా బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. సుజిత్ సంపత్ నందిగామ రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి ఎంవై దాసు కుమారుడు కావటం గమనార్హం. సుజిత్ సంపత్ తంజావూరు జిల్లా అడిషనల్ ఎస్పిగా బాధ్యతలు స్వీకరించటం పట్ల నందిగామ పట్టణ ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, దళిత సంఘాల నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అభ్యాసనపై విద్యార్థులకు సూచనలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని పలు పాఠశాలలను ఉయ్యూరు డివైఈవో ఐ. పద్మారాణి బుధవారం పరిశీలించారు. వచ్చే సంవత్సరం మార్చి 16వ తారీఖు నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు కొనసాగిస్తున్న వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలుపై ఆయా పాఠశాలల్లో పరిశీలించి విద్యార్థులకు అభ్యాసనపై పలు సూచనలు ఇచ్చారు. మొవ్వ పీఎం శ్రీశ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో 148 మంది విద్యార్థులు గల మూడు సెక్షన్లో కోసూరు శ్రీతుమ్మల విజయ విలాస రాజ్యలక్ష్మి ఉన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులతో, కాజ శ్రీ పేకేటినరసారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు సెక్షన్లలో గల 56 మందికి పలు సూచనలు ఇచ్చారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులై మండలాన్ని డివిజన్లో అగ్రగామిగా నిలపాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 ఏ భానుప్రకాష్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డఉమాశ్రీ (మొవ్వ) వెనిగళ్ళవెంకట సతీష్(కోసూరు ఇన్చార్జి), టి వెంకటరమణి(కాజ), సూరిశెట్టి శ్రీనివాస నెహ్రూ (కాజ రెగ్యులర్) పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కూటమి నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : జంతుబలుల గురించి కూటమి నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమని వైసిపి జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మీరు ఇలాంటి చర్యలకు పాల్పడ్డప్పుడు ఈ కూటమి నాయకులు ఏమాయ్యారన్నారు. ఫ్యాక్షన్ గురించి ఆవనిగడ్డ కూటమి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, గతంలో చంద్రబాబు, లోకేష్ బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎన్నోసార్లు వాళ్ల పార్టీ నాయకులు రక్తాభిషేకాలు చేశారని అప్పుడు వారు ఎక్కడికెళ్లారన్నారు. వాళ్ల నాయకుడి దగ్గర మెప్పు పొందడం కోసం కొందరు నాయకులు ఎల్లో మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడుతున్నారని, మాట్లాడడానికి రాష్ట్రంలో నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై కూటమి నాయకులు మాట్లాడాలని కోరారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల. జయ గోపాల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విభజన విభాగం అధ్యక్షులు చింతలపూడి . బాల భాస్కరరావు (బాలు) పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అరిసేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హుస్సేన్ పాలెం గ్రామంలో రూ. 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర వైద్య భవన నిర్మాణానికి బుధవారం మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం అన్ని అభివృద్ధి పనులను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ అథారిటీ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం గుడివాడ ఆర్కే జూనియర్ కాలేజీ వద్ద జెండాని ఆవిష్కరించి కేక్ ని కటింగ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ సలీమ్ మాట్లాడుతూ విద్యార్థుల పక్షుల పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ సంఘమని, ఎస్ఎఫ్ఐ నిర్వహించిన అనేక పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి నేడు దేశవ్యాప్తంగా అతి పెద్ద విద్యార్థి సం ఘంగా ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని చెప్పారు. ఆర్కే జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రామకృష్ణ, కరస్పాండెంట్ అనూష, ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కమిటీ సభ్యులు సుధీర్, జగన్,సాయి,పండు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ ఉపాధ్యక్షులుగా మీర్జా సుషీయత్‌ఆలీ

ప్రజాశక్తి-మొవ్వ : కృష్ణాజిల్లా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల్లో మీర్జా మషీయత్ అలీ (మొవ్వ హైస్కూల్) ఉపాధ్యక్షులుగా బుధవారం ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చలసాని అశోక్ కుమార్(మచిలీపట్నం), కన్వీనర్ జె ఎల్ ప్రసాద్, జిల్లా పరిషత్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కళ్ళేపల్లి శ్రీనివాసరావు (మచిలీపట్నం) , జిల్లా పరిషత్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి కే సంపత్ కుమార్ (మచిలీపట్నం), సాంబశివరావు, పాపయ్య , శ్యామ్ కుమార్ , రవికుమార్ , శ్రీనివాసరావు , సుధీర్, రవిచంద్ర, రాంబాబు, రాజు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి : మల్లెల

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రాష్ట్ర వడ్డెర సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు బుధవారం మచిలీపట్నంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక వడ్డెర నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. పలువురు వడ్డెర ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర జాతి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం పోతేపల్లి గ్రామానికి చెందిన వృద్ధ మహిళ సీతా కళ్యాణంకు ఉమ్మడి కృష్ణాజిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పామం అందజేశారు. ఇటీవలే మరణించిన వడ్లని పాండు కుటుంబాన్ని రామకృష్ణ పరామర్శించిన సందర్భంలో పోషించే భర్త కాలం చెందడం, ఓవైపు మతిస్థిమితం లేని కొడుకు, మరోవైపు వృద్ధురాలైన సీతా కళ్యాణం వేకువ జామునే మచిలీపట్నం సామస్ ఎదురుగా రోడ్లపై కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషిస్తుందని తెలుసుకున్న బండి రామకృష్ణ ఐదు వేల రూపాయల విలువైన సరుకులతో పాటు రూ.2,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండిశివ, కాటం మధు, తోట రాజేష్, శ్రీపతి చంద్రం, కటికల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు .

శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉమ్మడి జిల్లా రీజినల్ స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్లో శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనపరచి బహుమతులు సాధిం చారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన పోటీల్లో బాలికల విభాగం చెస్ లో వై. తేజస్వి ప్రథమ, బ్రాడ్ జంప్లో ఎం. అమృతప్రియ ద్వితీయ, టేబుల్ టెన్నిస్ లో కె.శరణ్య, బి.వర్ష ద్వితీయ స్థానం, ఖో-ఖో, వాలీబాల్లో తృతీయ స్థానాలు సాధించారు. బాలుర విభాగం డిస్కస్ త్రో, షాట్ పుట్ లలో సి హెచ్ ఎలీషా రాజు బాలకోటేశ్వరరావు ప్రథమ, ద్వితీయ స్థానాలు, టేబుల్ టెన్నిస్ సీహెచ్ ఎలీషారాజు తృతీయ స్థానం సాధించారు. విజేతలుగా నిలిచిన వారు, జట్లు జనవరి 28, 29 తేదీల్లో తిరుపతిలో జరి గే రాష్ట్రస్థాయి మీట్లో పాల్గొననున్నట్టు ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్ తెలిపారు. ఈ సందరరేగా కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బహుమతులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ శివకుమార్, అధ్యాపకులు అభినందించి రాష్ట్రస్థాయిపోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

జాతీయస్థాయి సైన్స్ ఎక్స్‌పోలో 'మల్లికార్జున' విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-గన్నవరం : వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీ రింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్-ఫోలో గన్నవరంలోని తమ విద్యార్థులు విజయం సాధిం చారని మల్లికార్జున పాఠశాల పాఠశాల ప్రధానోపా ధ్యా యులు మాదవీలత అన్నారు. బుధవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదవీలత మాట్లా డుతూ ఈ పోటీలో వివిధ పాఠశాలలకు సంబందించిన విద్యార్థులు తయారు చేసిన 200 ప్రాజెక్టు ప్రదర్శించగా తమ పాఠశాల విద్యార్తులు ఆర్. దుర్గా, బి. ఎమ్మి శాల్మన్, వి. పార్థు, పి. ఆకాష్ బాబు చందు రెండవ బహుమతిని సాధించారని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

అర్హులైన కళాకారులకు పింఛన్లు అందిస్తాం : గుమ్మడి

మాట్లాడుతున్న గుమ్మడి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రాచీన కాలం నుండి నాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఉందని దానిని ప్రజలందరూ ఆదరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని ఆయన స్వగ్రామమైన మేడూరులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ పేదలను ఆదు కుంటోందన్నారు.అర్హులైన కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గుళ్ల పల్లి సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, అభాగ్యులకు సకాలంలో పింఛన్లు అందించి ఆదుకుంటోందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం మంత్రి మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలెం గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి గ్రామానికి చెందిన కతిక వెంకాయమ్మకు వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, బుద్దే స్వప్నకు వికలాంగు పింఛన్ రూ.6 వేలు అందించారు. సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ అథారిటీ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మండలంలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో తెలుగుదేశం పార్టీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదిటి. జనార్ధన్‌రావు, మండల ఉపాధ్యక్షురాలు నడకుదిటి జననీ కుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : పట్టణంలో పలు వార్డులు నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్ పంపిణీ చేశారు. అలాగే ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డెప్యూటీ ఎంపీడీఓ వి.ఎలీషారావు పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో శాయన ప్రకాష్, సూరపనేని పరంధామయ్య ఉన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మోపిదేవి మండల పరిధిలోని మెరకనపల్లి గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి సునీల్, సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : బందరులో పింఛన్ల పంపిణీలో మచిలీపట్నం నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బందరులో పింఛన్లు అందిస్తున్న దృశ్యం

కాంతి స్కూల్ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 27, 28 తేదీలలో విజయవాడ ఎనికెపాడులోని విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవ్ పోటీలలో క్రాంతి హైస్కూల్ విద్యార్థులు అత్యధిక బహుమతులు గెలుచుకొని ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను సాధించారు. ఈ ఛాంపియన్షిప్‌ను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మీదుగా విద్యార్థులు అందుకున్నారు. ఈ ఛాంపియన్ షిప్‌ను సాధించిన విద్యార్థులకు బుధవారం క్రాంతి హైస్కూల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కొండపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చెన్నుబోయిన చిట్టి బాబు, వైస్ చైర్ పర్సన్ చుట్టుకుదురు శ్రీను పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుష్.. మన వారసత్వ ఆరోగ్య సంపద : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రాచీన వైద్య విధానం మన దేశ వారసత్వ సంపద అని.. ఆయుర్వేదం, యోగా, ప్రక తివైద్యం, యునాని, సిద్ధ, హెూమియోపతి (ఆయుష్)పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించి, ప్రభుత్వాల చొరవ, ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌కు వివిధ పనులపై వచ్చే సందర్శకులకు వైద్యాధికారులు ఆయుష్ విశిష్టతపై అవగాహన కల్పించారు. కొందరిని పరీక్షించి, ఔషధాలు అందించారు. కలెక్టర్ లక్ష్మీశ ఇగ్నైట్ సెల్‌ను సందర్శించి ఆయుష్ వైద్యులకు వివిధ సూచనలు చేశారు. జిల్లాలో ఏడు ఆయుష్మాన్ మందిర్‌లు, ఆరు ఆయుష్ డిస్పెన్సరీలు ఉన్నాయని.. అదేవిధంగా విజయవాడలో డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉన్నాయని, వీటిద్వారా మెరుగైన సేవలు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆరోగ్య ఆంధ్ర సాధనలో ఆయుష్ విభాగం కూడా కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, డా. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌ఒ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-విజయవాడ : గత ఏడాదిన్నర కాలంగా ఎన్‌టిఆర్ జిల్లా పౌర సరఫరా అధికారి (డీఎస్వో)గా పనిచేస్తున్న ఎ.పాపారావు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. వారికి విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పౌర సరఫరాల డీఎం టీవీ సతీష్, ఇతర జిల్లా అధికారుల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం మండలంలోని బండిపాలెం గ్రామానికి చెందిన బొల్నిడి కిషోర్, శ్రావణిల కుమారుడు శ్రేయాన్స్ నందన్ రూ.10,116లు విరాళంగా అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం దాతలకు స్వామి వారి ప్రసాదాలు అందించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్, ఆలయ సహాయ కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు.

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి జగ్గయ్యపేట: హర్యానా రాష్ట్రం, ఫరీదాబాద్ వేదికగా జనవరి 7 నుండి 11వ తేదీ వరకు జరగనున్న నేషనల్ బెంచ్ ప్రెస్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన క్రీడాకారులు అబ్దుల్ వహాబ్, షేక్ ఇబ్రహీం ఎంపికయ్యారు. కోచ్ గంటా వెంకటేశ్వర్లు శిక్షణలో ఈ క్రీడాకారులు జగ్గయ్యపేట క్రీడా వికాస్ కాంద్రంలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయిలో ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు అబ్దుల్ వహాబ్, షేక్ ఇబ్రహీం ఎంపికవ్వడం పట్ల ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ టి కృష్ణారావు అభినందనలు తెలిపారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామంలో గరికపాడు డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రతలో పత్తి పండించే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రవి కిషోర్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి వేసుకోవడం వలన అధిక దిగుబడులను పొందవచ్చని, గులాబీ రంగు పురుగు నివారణ కోసం లింగాకర్షక బుట్టలు ఎకరానికి నాలుగు చొప్పున వేసుకోవాలని, ఈ పురుగు నివారణకు తప్పనిసరిగా వేప నూనె పిచికారి చేసుకోవాలని వివరించారు. అలాగే వరి, మొక్కజొన్న, మిరప పంటలలో రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ అధికారి భవాని, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన పాల సేకరణ భవనాన్ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. గ్రామీణ పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడం, పాల ఉత్పత్తిదారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి స్టేట్ విజయ మిల్క్ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.